**తెలంగాణ ప్రభుత్వం**
**తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్**
**కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్**
**డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (DOST)**
**<u>ప్రెస్ నోట్ 19-08-2023</u>**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లను సమీక్షించడానికి ఏడు విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్‌లతో శ్రీమతి. వాకాటి కరుణ, విద్యా శాఖ కార్యదర్శి గారు మరియు TSCHE చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి గారు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ విద్యా సంవత్సరంలో 16 సెక్టార్ స్కిల్ కౌన్సిల్ కోర్సులను 64 కళాశాలలో ప్రారంభించడం జరిగింది. అందులో 29 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 35 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. అట్లాగే బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్ మరియు బిఎస్సి బయోటెక్నాలజీ హానర్స్ కోర్సులు కూడా నూతనంగా ప్రారంభించబడినవి. ఇంతవరకు దోస్త్ ద్వారా డిగ్రీ కళాశాలలో 1,89,046 మంది విద్యార్థులు రిపోర్టు చేయడం జరిగింది. ఇంజనీరింగ్, నీట్ మరియు అగ్రికల్చర్ కోర్సుల్లో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతున్నందున విద్యార్థుల సౌకర్యార్థం మరో విడత దోస్త్ అడ్మిషన్లను నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

ఈ సమీక్ష సమావేశంలో ప్రొఫెసర్ ఎస్కే. మహమ్మద్, వైస్ చైర్మన్, తెలంగాణ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ గారు, ప్రొఫెసర్ డి. రవీందర్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారు, ప్రొఫెసర్ సిహెచ్. గోపాల్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారు, ప్రొఫెసర్ ఎస్. మల్లేశం, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారు, ప్రొఫెసర్ ఎల్వీ .లక్ష్మీకాంత్ రాథోడ్, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారు, ప్రొఫెసర్ ఎం. యాదగిరి, తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గారు, ప్రొఫెసర్ ఎం. విజ్జులత, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గారు, ప్రొఫెసర్ వీ. రామచంద్రం, సి డి సి గారు, ప్రొఫెసర్ డిఎస్ఆర్, రాజేందర్ సింగ్, జాయింట్ డైరెక్టర్ గారు, ప్రొఫెసర్ జి. యాదగిరి, జాయింట్ డైరెక్టర్ గారు, ప్రొఫెసర్ పి. బాల భాస్కర్, సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ గారు, డాక్టర్ సౌందర్య జోసెఫ్, రూస ప్రాజెక్ట్ ఆఫీసర్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

DOST-2023 స్పెషల్ డ్రైవ్ దశ షెడ్యూల్ 28-08-2023 నుండి 15-09-2023 వరకు జరుగుతాయి.

1. ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులందరూ అర్హులు, ఈ ప్రత్యేక డ్రైవ్ కోసం వెబ్ ఎంపికలు చేసుకోవచ్చు.

2. ఇంకా రిజిస్టర్ చేసుకోని అభ్యర్థులు కూడా ఈ స్పెషల్ డ్రైవ్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు, వెబ్ ఆప్షన్‌లను ఎంపిక చేసుకోవచ్చు.
3.DOST-2023 స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ వివరాలు జతపరచడం జరిగింది.

Sd/-
శ్రీమతి. వాకాటి కరుణ
ప్రభుత్వ కార్యదర్శి తెలంగాణ, ఉన్నత విద్య

Sd/-
ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి గారు
చైర్మన్, TSCHE

The DOST- 2023 Special Drive Phase Schedule is as follows:

| Sl. No | Details | From | To |
|---|---|---|---|
| 1 | **Special Drive Phase** Registration (with registration fee of Rs.400/-) | 28.08.2023 | 04.09.2023 |
| 2 | **Special Drive Phase** web options | 28.08.2023 | 05.09.2023 |
| 3 | **Special Drive Phase** Verification of Special Category Certificates (PH/CAP/NCC/Extra-Curricular Activities) | 04.09.2023 | |
| 4 | Publishing **Special Drive Phase** Seat allotment | 09.09.2023 | |
| 5 | Online self-reporting (by online payment of college fee/ seat reservation fee as the case may be) **Special Drive Phase** by students | 10.09.2023 | 15.09.2023 |
| 6 | Reporting to Colleges by the students who have already self-reported their seats online in **Special Drive Phase** | 11.09.2023 | 15.09.2023 |